# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

ఆరోజు శుక్రవారం కాబట్టి బ్యాంక్‌లో రష్ అంతగా లేదు. కంప్యూటర్‌లో అడ్వాన్స్ అక్కౌంట్స్ చూసుకుంటున్న నేను యథాలాపంగా తలెత్తి చూస్తే ఎదురుగా ఉన్న కుర్చీలో ఓ అందమైన అమ్మాయి కూర్చుని ఉండడం కనిపించింది.

ఊదారంగు చీర, అదే రంగు రవిక ధరించి చూచే కొద్దీ చూడాలనిపించేలా ఉంది. ఆమె చూపులు నా చూపులతో కలియడంతో గబుక్కున ముఖం కంప్యూటర్ వైపు తిప్పాను. ఆమె నా వైపు చూసి నవ్వినట్లు అనిపించి మళ్ళీ ఆమె వైపు చూశాను. అవును నిజమే ఆమె నవ్వుతూంది నావంకే చూస్తూ.

నేనూ నవ్వాను కళ్లతోనే ఏం కావాలన్నట్టు చూస్తూ.



## బంగారుబొమ్మ

- సిఎన్.చంద్రశేఖర్

ఆమె లేచి నా దగ్గరకు వచ్చి "అక్కౌంట్ ఓపెన్ చేయాలి" అంది.

నేను అక్కౌంట్ ఔపెనింగ్ ఫారం తీసి ఇవ్వబోతూంటే "అన్నీ సిద్ధంగా ఉన్నాయి. నన్ను ఇంట్రడ్యూస్ చేయడానికి ఎవర్నీ పిలుచుకురాలేదు" అంది బాధగా ముఖం పెట్టి.

ఆమె దగ్గరున్న ఫారం తీసుకుని చూశాను. ఆమె స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తుందని తెలిసింది ఆ ఫారం చదివాక. అక్కౌంట్ ఓపెన్ చేయడానికి అవసరమైన డాక్యుమెంట్స్ ఆమె జతపరిచింది.

నేను 'ఇంట్రడ్యూసర్'కాలమ్‌లో సంతకం చేస్తూంటే ఆమె ఆశ్చర్యంగా చూసింది నా వైపు.

"తెలియనివాళ్లను ఇంట్రడ్యూస్ చెయ్యకూడదని బ్యాంక్ రూల్ అట గదా. మీ స్టాఫ్ ఒకర్ని అడిగితే చెయ్యలేదు. మీరు మాత్రం రిస్క్ తీసుకున్నారు" అంది కృతజ్ఞతగా.

"యాంటీ సోషల్ ఎలిమెంట్స్ తమ కార్యకలాపాలకు బ్యాంకులను వాడుకోకుండా ఉండేందుకు ఈ ఇంట్రడక్షన్ తప్పనిసరి చేశాయి బ్యాంకులు. తెలిసి తెలిసి దుండగులను, దుష్టులను ఎవరూ ఇంట్రడ్యూస్ చేయరని బ్యాంకుల ఉద్దేశ్యం. మీరు యాంటీ సోషల్ ఎలిమెంట్ కాదని నాకు తెలుసు. అందుకే ఇంట్రడ్యూస్ చేశాను" అన్నాను.

పదినిముషాల తర్వాత పాస్‌బుక్ ఆమె చేతికి ఇస్తూ "ఆల్‌ది బెస్ట్" అన్నాను.

"థ్యాంక్యూ. థ్యాంక్యూ వెరీమచ్. నా పేరు..."

"సుప్రియ... లెక్చరర్. మీ వివరాలన్నీ అప్లికేషన్‌లో చూశానుగా"

"అవును కదూ. ఉంటానండీ. థ్యాంక్యూ వన్స్ అగైన్ ఫర్ ఆల్ యూ హేవ్ డన్" అంది.

ఆమె వెళ్లిపోయాక నా సీటు దగ్గరికి వెళుతూ 'మీరిచ్చిన అప్లికేషన్‌లో ఒక విషయం నాకెంతో నచ్చింది సుప్రియగారూ. అది మీకింకా పెళ్లి కాలేదన్న విషయం" అనుకున్నాను మనసులో.

ఆ తర్వాత మా ఇద్దరి మధ్య పరిచయం పెరిగింది. ఆమె వారానికి కనీసం మూడుసార్లు బ్యాంకుకు వచ్చేది. ఆమె బ్యాంకులో ఉన్నంతసేపు నా మదిలో ఏదో అలజడి కలిగేది. ఆమెకు చాలా కంపెనీల్లో షేర్లు ఉన్నట్టున్నాయి. ఎప్పుడు చూసినా ఆమె చేతిలో డివిడెండ్ వారెంట్లుండేవి. వాటిని తన అక్కౌంట్‌లో జమ చేయమని నా చేతికిచ్చేది. చేతినిండా పని ఉన్నా అడిగింది సుప్రియ కాబట్టి ఆమె పనులన్నీ చేసి పెట్టేవాణ్ణి.

మా బ్యాంకు వాళ్ళు ప్రవేశపెట్టిన మ్యూచువల్ ఫండ్స్ గురించి, లైఫ్ ఇన్స్యూరెన్స్ గురించి నన్ను ప్రశ్నించేది. కొన్ని ప్రశ్నలకు నాకే సమాధానాలు తెలియక ప్రక్కవాళ్లను అడిగి తెలుసుకుని ఆమెకు చెప్పేవాణ్ణి.

ఒకరోజు "మీ బ్యాంకులో హౌసింగ్‌లోన్ ఇస్తారా?" అని అడిగింది.

"ఎందుకివ్వం? మాకు కావలసిన డాక్యుమెంట్స్ ఇచ్చినట్లయితే తప్పకుండా ఇస్తాం. ఇంతకూ లోన్ ఎవరికి?"

"నాకే. గాయత్రీనగర్‌లో ఓ ప్లాటు కొన్నాను. ఇల్లు కట్టాలని అనుకుంటున్నాను"

"వెరీగుడ్. మీకైతే అసలు ఇబ్బందే లేదు" అంటూ ఆమెకు ఏ డాక్యుమెంట్స్ ఇవ్వాలో లిస్ట్ రాసిచ్చి "అన్నీ సిద్ధం చేసుకున్నాక చెప్పండి. సైట్ చూడ్డానికి వస్తాం" అన్నాను.

★ ★ ★

దాదాపు నెలరోజుల తర్వాత ఆమె తన సైట్‌ను చూడ్డానికి రమ్మని ఆహ్వానించింది. ఆమె స్కూటీపై వెళుతూంటే నేను మోటార్‌బైక్ మీద ఆమెను అనుసరించాను. పట్టణానికి ఓ చివర ఉన్న కాలనీ అది. చుట్టు ప్రక్కల చాలా ఇళ్ళు వచ్చేశాయి అప్పటికే.

"చాలా డీసెంట్‌గా ఉంది మీ కాలనీ" అన్నాను.

"అవును. అందరూ ఉద్యోగస్తులే. రిజిస్ట్రేషన్‌తో కలిపి ఐదులక్షలైంది"

అంత డబ్బు ఆమె ఎలా సమకూర్చుకోగలిగిందో నాకు అర్థంకాలేదు. బ్యాంకులో ఆఫీసర్‌గా ఆరేళ్ళుగా పనిచేస్తున్నా ఓ ఇంటిస్థలం కొనుక్కోలేకపోతున్నాను నేను. మళ్ళీ 'బహుశా ఆమె తల్లిదండ్రులు ఆమెకు సహాయం చేసి ఉండవచ్చు'అనుకున్నాను.


"ఈ కాలనీలోనే నేనుండేది. రండి మా ఇంటికి వెళదాం" అంది స్కూటీ స్టాండ్ తీస్తూ.

చాలా చిన్న ఇల్లు అది. కేవలం ఇద్దరు ఉండడానికి సరిపోతుంది.

"నేను, మా కొలీగ్ కలిసి తీసుకున్నాం ఈ ఇంటిని. ఆమె ఊరికెళ్లింది ఈరోజు" అంది.


"మరి మీ అమ్మానాన్నలు?"

"తిరుపతిలో ఉన్నారు. నాన్నకు ఇంకా ఐదేళ్ళ సర్వీస్ ఉంది. నేను ఆదివా



## మళ్లీ కనువిందే!

అజయ్ దేవ్‌గన్-కాజోల్‌ల జంట వీక్షకులకు కనువిందు చేయనుంది. అజయ్ దేవ్‌గన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్న కొత్త చిత్రం 'మైంతుమ్ ఔర్ తుమ్' చిత్రంలో కాజోల్ నటిస్తోంది. ఇంతకుముందు వీరు నటించిన 'ప్యార్‌తో హోనా హైతో', 'రాజు చాచా'లాగే ఈ చిత్రం కూడా బాగా వస్తుందంటున్నారు. ఇందులో మొదటి చిత్రం హిట్ అయిన సంగతి విదితమే. ఆ తరహాలోనే ఈ చిత్రం మంచి హిట్ సాధించాలని కోరుకుందాం.



రాలు వెళ్లి అమ్మానాన్నల్ని చూసి వస్తుంటాను''

నేను సుప్రియనే చూస్తున్నాను. ఇంత అందమైన అమ్మాయి ఒంటరిగా ఉంటూ ఉద్యోగం చేసుకుంటూ, ఇల్లు, షేర్లూ....ఇలా అన్ని విషయాల్లో పరిజ్ఞానం కలిగి చురుకుగా ఉండడం నన్ను ఆశ్చర్యపరిచింది.

"పేపర్ చూస్తూండండి. కాఫీ తెస్తాను'' అంటూ లోపలికెళ్లింది. టీపాయ్ మీదున్న పేపర్ తీసి చూశాను. 'బిజినెస్ లైన్' పేపర్ అది. నిరాసక్తంగా మళ్లీ టీపాయ్ మీద పెట్టాను.

కాఫీ త్రాగుతుంటే ఆమె ఇతర బ్యాంకుల్లో హౌసింగ్‌లోన్ తీసుకుంటే వడ్డీ ఎంతవుతుంది. మా బ్యాంకులో వడ్డీ రేటు ఎంత ఇత్యాది విషయాల గురించి ప్రశ్నించింది. నాకు తెలిసినంత ఆమెకు చెప్పాను.

నేను బయలుదేరుతుంటే "మీ దగ్గర సెల్ ఉందా?'' అని అడిగింది.

ఉందన్నట్టు తలూపాను.

"మీ నెంబర్ చెప్పండి'' తన సెల్ చేతిలోకి తీసుకుంటూ అంది.

చెప్పాను.

"బిఎస్ఎన్ఎల్ ఫోనా?''

"అవును. మీది?''

చెప్పింది. ఆ కంపెనీ సెల్‌ఫోన్ తీసుకుంటే ఎన్ని ఉపయోగాలున్నాయో ఐదు నిముషాలు చెప్పింది. నన్నూ ఆ కంపెనీ సెల్‌కు మారమని చెప్పింది.

"నేను అంతగా వీటి గురించి ఆలోచించను. మా అమ్మానాన్నలకు అందుబాటులో ఉండాలని ఈ సెల్ కొన్నాను''

"మీకు స్నేహితులు లేరా?'' జాలిగా చూస్తూ అడిగింది.

"ఎందుకు లేరు? నా వయసు వాళ్లకు ఎవరికీ లేనంతమంది స్నేహితులు ఉన్నారు. మేము తరచుగా ఫోన్లో మాట్లాడుకుంటూంటాం. కాకపోతే లెక్కలు వేసుకుని మాట్లాడ్డం నాకు ఇష్టం ఉండదు''

ఆ తర్వాత నేను ఆమెకు లోన్ శాంక్షన్ చేయడం, ఆమె ఇల్లు పూర్తిచేయడం జరిగింది. పెరిగిన పరిచయంతో ఆమె నా మనసంతా నిండిపోయింది. బ్యాంకులో లేని సమయంలో ఆమె గురించే ఆలోచించేవాడిని.

ఓ రోజు బ్యాంకుకు వచ్చి "నిన్న మీరు బ్యాంకుకు శెలవా?'' అని అడిగింది.

"అవును. మా నాన్నగారికి ఆరోగ్యం బాగా లేకుంటే చూద్దామని చెన్నై వెళ్లాను''

"మీ సెల్‌కు ఫోన్ చేశాను గాని రింగ్ పోలేదు''

"రాష్ట్రం మారాను కదా. ముందు సున్న కొట్టాలి. ఇంతకూ ఎందుకు చేశారు ఫోన్?''

"ఈ నెల నా అక్కౌంట్ నుంచి లోన్ ఇన్‌స్టాల్‌మెంట్ రికవర్ చేయలేదు మీరు''

"స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ ఫెయిలై ఉంటుంది. ఈరోజు చేస్తాను దీని గురించి కంగారుపడ్డారా?'' నవ్వుతూ అడిగాను.

"మరి మాకు వడ్డీ నష్టం కదా?'' అంది.

అంత చిన్న మొత్తం మీద నాలుగురోజులకు పడే వడ్డీ గురించి ఆమె అంతగా ఆలోచించడం నన్నాశ్చర్యపరిచింది.

* * *

ఓరోజు సాయంత్రం శివాలయానికి వెళ్లి దేవుని దర్శనం చేసుకుని ఆలయం లోగిలిలో కూర్చున్నాను. ఇంతలో గదిలోకి అడుగుపెట్టిన సుప్రియను చూసి నాకళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. ఆమె గుడిచుట్టూ ప్రదక్షిణలు చేస్తూంటే ఆమె వైపే చూస్తూండిపోయాను.

లేత నీలిరంగు చీరలో ఆమె అలా నడుస్తూంటే ఏ దేవకన్యో దివినుంచి భువికి దిగి వచ్చి శివుని అనుగ్రహం కోసం ప్రదక్షిణాలు చేస్తున్నట్టు అనిపించింది.

ఆమె గర్భగుడి నుంచి బయటకు వచ్చాక నేను లేచి పలకరించాను.

"కూర్చోండి. ఓ ఐదునిముషాలు మాట్లాడుకుందాం'' అన్నాను.

"లేదండీ. ఓ ఫ్రెండ్ ఇంటికి వచ్చాను. వాళ్ళ ఇల్లు లాక్ చేసి ఉంటే అక్కడే వెయిట్ చేయడం ఎందుకని గుడికి వచ్చాను. నేను వెళ్లాలి'' అందామె.


"వెళ్ళండి'' అన్నాను నిరుత్సాహంగా.

ఆమె వెళ్లిపోయింది. నేను అక్కడే చాలాసేపు కూర్చుండిపోయాను. గుడిలో రష్ లేదు. వాతావరణం చాలా బాగుంది. అయితే నా మనసే బాగా లేదు. ప్రేమ ఎంత గొప్పదో విన్నాను. ఎంత బాధిస్తుందో ఇప్పుడు తెలుస్తోంది. అదీ వన్‌సైడ్‌లవ్ అయితే మరింత బాధాకరం. 'సుప్రియపై మనసు పారేసుకోకముందు బ్యాంకులో ఎంత ఉత్సాహంగా ఉండేవాడిని? కొలీగ్స్‌తో ఎన్ని తమాషా కబుర్లు చెప్పేవాడిని? సుప్రియతో పరిచయం అయ్యాక , తన ఆలోచనల్లో ఆమె నిండిపోయాక మూడీగా తయారయ్యాను. ఆమె నుంచి

## అతి పాడవైన సందేశం

'ఇక్కడ పనిచేస్తున్నవారిని తమకు కేటాయించిన పనులు పూర్తి అయ్యే వరకూ మంచు, వాన, ఎండకానీ, వెలుగు నీడలు కానీ ఆపలేవు' న్యూయార్క్ నగరంలోని జనరల్ పోస్టాఫీసు భవనం ప్రవేశ ద్వారంపై ఈ వాక్యం చెక్కబడి ఉంది. 1913వ సంవత్సరంలో న్యూయార్క్‌లోని 31, 33వ వీధి మధ్య ఎనిమిదవ అవెన్యూ వద్ద ఈ భవనం నిర్మాణం జరుగుతున్నప్పుడు ఈ భవనంపై చెక్కబడేందుకు ఒక సరైన వాక్యం కోసం నిర్మాణ నిపుణుడు విల్లియం.ఎం.కెండాల్ గట్టిగా ప్రయత్నాలు చేయసాగాడు. క్రీస్తు పూర్వం ఆరు మరియు ఐదు శతాబ్దాలలో పర్షియా దేశాన్ని సందర్శించి అప్పటి రాజు ద్వారా అమలులో ఉన్న వార్తి సౌకర్యాలను వర్ణిస్తూ తన పుస్తకంలో నమోదుచేసిన చరిత్రకారుడు హెరొడోటస్ మాటలు విలియం కెండాల్ దృష్టిని ఆకర్షించాయి. ఆ పుస్తకంలో ఇలా రాయబడి ఉంది. 'ఈ వార్తాహరులకు మించిన వేగంతో ఏ మనిషి ప్రయాణం చేయలేడు. వాన, మంచు, ఎండలకు మించిన వేగంతో వీరి వేగానికి గానీ, వీరు చేస్తున్న పనికిగానీ అడ్డురావు' ఈ మాటలనే కెండాల్ వాడుకుని అక్కడి జీపీఓపై చెక్కించాడు. పోస్టాఫీస్‌లో పనిచేసే వారికి కావాల్సిన స్ఫూర్తిని, ఉత్సాహాన్ని ఇస్తూ వారి త్యాగశీల గుణాలను ప్రోత్సహించి వారిలో ఒక గర్వాన్ని రేకెత్తిస్తున్న ఈమాటలకు మించిన మాటలు మరెక్కడా ఇంతవరకు చెక్కబడలేదు.

-బద్దిగం



ఎటువంటి స్పందనా లేదు.

కనీసం తనతో ఐదునిముషాలు కూర్చుని మాట్లాడే తీరిక కూడా ఆమెకి లేదు' అనుకుని నిట్టూర్చాను.

ఇంటికి తిరిగి వస్తూంటే దారిలో ఓ ఇంటిముందు సుప్రియ స్కూటీ కనిపిస్తే ఒక్క క్షణం ఆగాను. 'అనంతమూర్తి-షేర్ బ్రోకర్' అన్న నేమ్‌బోర్డ్ కనిపించింది ఆ ఇంటి ముందు.

* * *

ఆరోజు సుప్రియ బ్యాంకుకు వచ్చి నాతో మాట్లాడి వెళ్లాక మా కొలీగ్ రామన్ నన్ను సమీపించి "ఎంతవరకూ వచ్చింది?" అని అడిగాడు.

"ఏమిటి?"


"మీ ప్రేమ"

"ఇంకా ప్రేమ దాకా రాలేదు"



## బాయ్‌ఫ్రెండ్ కావాలి!

'అనుకున్నామని జరగవు అన్నీ..జరిగేవన్నీ మన మంచికని' అని పాడుకుంటోంది బిగ్‌బ్రదర్ షో విజేత శిల్పాషెట్టి. జాత్యహంకార వ్యాఖ్యలతో ఎక్కడలేని ప్రచారాన్ని పొందిన ఈ భామ ఆ షోలో విజేతగా నిలిచి లెక్కలేనంత డబ్బు, ఇమేజ్‌ని సొంతం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిలో పడిన ఈ భామకి ఇప్పుడు అర్జెంట్‌గా ఓ బాయ్‌ఫ్రెండ్ కావాలిట.




"అదేంటి? అంతసేపు మాట్లాడుకుంటారు ఇద్దరూ. మీరిద్దరూ ప్రేమించుకుంటున్నారని బ్యాంకులో చాలామంది అనుకుంటున్నారు"

"మేం మాట్లాడుకుంటున్న మాట నిజం. వేటి గురించో తెలుసా? షేర్ మార్కెట్ గురించి, మ్యూచువల్ ఫండ్స్ గురించి. ఆమె పట్ల నాకు ఆసక్తి ఉన్న మాట నిజం. కానీ ఆమె మాత్రం నన్ను ఓ బ్యాంకర్‌లా, ఫైనాన్షియల్ అడ్వైజర్‌లా మాత్రమే భావిస్తోంది"

"మీ జంట బాగుంటుంది కిరణ్. 'మేడ్ ఫర్ ఈచ్ అదర్'లా ఉంటారు ఇద్దరూ"

"కావచ్చు కానీ అభిరుచులు కలవాలిగా. నేను బంగారంలాంటి మనసున్న అమ్మాయిని భార్యగా కోరుకుంటున్నాను. కానీ సుప్రియ ఒట్టి బంగారుబొమ్మ మాత్రమే"

"ఎవరి అభిరుచులు, ఆలోచనలు వాళ్ళవి. మనం తప్పు పట్టకూడదు"

"తప్పు పట్టడంలేదు. ఆమెలాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తి ఆమెకు మంచి జత అవుతాడు. నా అభిరుచులకు తగ్గ వ్యక్తి కాదన్నాను...అంతే!"

* * *

ఓరోజు సుప్రియ బ్యాంకుకు వచ్చి తను మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో చీటీ పాడానని చెప్పి నన్ను ష్యూరిటీ సంతకం చేయమని అడిగింది.

"మా బ్యాంకు రూల్స్ ప్రకారం మేము బయట అప్పులు చెయ్యడం గానీ, వేరొకరికి ష్యూరిటీ వెయ్యడం గానీ చేయకూడదు" అన్నాను.

"మీరు ష్యూరిటీ వేసినట్లు నేనేం పేపర్లో ప్రకటన ఇవ్వనులెండి. మీరు చెప్పకుండా ఉంటే బ్యాంకులో ఎలా తెలుస్తుంది?"

"అయినా రూల్స్‌కి వ్యతిరేకంగా ప్రవర్తించడం నాకు నచ్చదు"

"నేను తర్వాత ఇన్‌స్టాల్‌మెంట్లు కట్టనని మీకు అనుమానం ఉన్నట్లుంది" ఆమె మాటల్లో వెటకారం ధ్వనించింది.

నా మనసు ఎంతో బాధపడింది ఆమె మాటలకు.

"పోనీ..అలాగే అనుకోండి" అన్నాను మాటలు పెంచడం ఇష్టంలేక.

"స్నేహితులను నమ్మాలండీ కిరణ్‌గారూ. ఆ నమ్మకమే లేకుంటే ఈ ప్రపంచంలో బ్రతకలేం" అంది హితబోధ చేస్తున్నట్లు.

ఒక్కసారిగా ఆవేశం పొంగుకొచ్చింది నాలో.

"స్నేహితులా? ఎవరండీ స్నేహితులు? మనం స్నేహితులమా? అలా ఎన్నడూ మీరు ప్రవర్తించలేదే? నేనెక్కడ ఉంటున్నాను. నా తల్లిదండ్రులు ఎక్కడ ఉన్నారు. ఏం చేస్తున్నారు అన్న విషయాలు ఎప్పుడైనా అడిగారా? ఒక్కరోజు కూడా మనం ఐదునిముషాలు కూర్చుని మన అభిరుచుల గురించి మాట్లాడుకోలేదు. ఇష్టాయిష్టాలు తెలుసుకోలేదు. నేను మీకు స్నేహితుడిని కాను. ఫైనాన్షియల్ అన్‌పైడ్ కన్సల్టెంట్‌ని. మీరు నాకు స్నేహితురాలు కాదు. పరిచయస్తురాలు. మా బ్యాంకుకు కస్టమర్. అంతే. మీ మనసు చుట్టూ డబ్బు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, ఎల్ఐసి పాలసీలు బూజు పట్టి ఉన్నాయి. ఒక్కసారి ఆ బూజు దులపండి. అందులో కూరుకుపోయిన మనసును బయటకు లాగండి. అప్పుడు తెలుస్తుంది మీకు స్నేహం, అభిమానం, ప్రేమ, అనుబంధం అంటే ఏంటో. అంతవరకూ మీరు నా దృష్టిలో ఏ స్పందనా లేని ఓ షేర్ సర్టిఫికెట్‌తో సమానం"

నేను అలా మాట్లాడుతానని ఆమె ఊహించలేదు. షాక్ తిన్నట్లు చూస్తూండిపోయింది నా వైపు.

ఆ తర్వాత ఆమె బ్యాంకుకు వచ్చినా నా సీటు దగ్గరకు రావడం మానేసింది.

ఇప్పుడు సుప్రియ అందమైన అమ్మాయిలా కనిపించడం లేదు నాకు, నడుస్తున్న నోట్ల కట్టలా కనిపించసాగింది.

★